www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -241 బుధవారం 13 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## గవర్నర్ అనుమతి రాగానే
# కేటీఆర్‌పై చర్యలు

- గవర్నర్ అనుమతి నుంచి తప్పించుకోవడానికే కెటిఆర్ ఢిల్లీలో చక్కర్లు
- కలెక్టర్‌పై దాడి తీవ్రమైన అంశం
- దాడి చేసిన వారిని వదిలిపెట్టం
- హస్తినలో విలేకరులతో సీఎం రేవంత్‌రెడ్డి



2లో.

## అమృత్ టెండర్ల అవినీతిపై
# ఆధారాలున్నాయ్

అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు - త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్
రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి - కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా :ఢిల్లీలో కేటీఆర్

న్యూఢిల్లీ, నవంబర్ 12,ప్రజావినికిడి: తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో.



## కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ

రాష్ట్ర విద్యుత్ అంశాలపై డిప్యూటీ సీఎం చర్చ



న్యూఢిల్లీ, నవంబర్ 12,ప్రజావినికిడి:

దేశ రాజధాని దిల్లీ నగరంలో మంగళవారం కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి అధ్యక్షతన, రాష్ట్రాల, కేంద్రపాలితప్రాంతాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం జరిగింది.ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్పో సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్య క్రమానికి తెలం గాణ రాష్ట్రం తరఫున ఉప ముఖ్య మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా దక్షిణ తెలంగాణ విద్యు త్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషరఫ్ ఫరూఖి, ఐఏఎస్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లా ల్‌తో ప్రత్యేకంగా సమావేశమైన ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రానికి సంబంధించిన వివిధ విద్యుత్ సంబంధిత అంశాలను చర్చించారు.

## లగచర్ల ఫార్మా ఘటన
# పోలీసుల అదుపులో 52 మంది

- బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు
- దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు
- పరారీలో పట్నం అనుచరుడు సురేశ్
- ఘటనపై ఆరా తీసిన మంత్రి శ్రీధర్ బాబు
- రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్న పోలీసులు



## నాసిరకం, నకిలీ మెడిసిన్
# తయారీపై నజర్

కఠిన చర్యలకు ఉపక్రమించిన వైద్యారోగ్యశాఖ
అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
ఆదేశించిన మంత్రి దామోదర





2లో.

## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు




## ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో
# ముగిసిన విచారణ... తీర్పు రిజర్వ్

- సింగిల్ బెంచ్ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లిన అసెంబ్లీ కార్యదర్శి
- అప్పీల్ చేసే అర్హత లేదన్న బిఆర్ఎస్ తరపు న్యాయవాది
- వాదనలు ముగిసినట్లు వెల్లడించిన సీజే ధర్మాసనం




హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి: తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో విచారణ ముగిసింది. ఈ కేసులో తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై సింగిల్ బెంచ్ తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు. అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది మోహన్ రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ విచారణకు అర్హత లేనిదని హైకోర్టుకు తెలిపారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సిందేనన్నారు. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం... విచారణ ముగిసిందని తెలిపింది.

కాగా, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకోవాలన్న హైకోర్టు బెంచ్ తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే హైకోర్టు జోక్యం తగదని అప్పీల్ చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# లగచర్ల ఫార్మా ఘటన పోలీసుల అదుపులో 52 మంది

హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగమోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగమోని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమయంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.సోమవారం అర్ధరాత్రి 28 మంది గ్రామస్థులను అదుపులోకి తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదకను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం. అందులోభాగంగా మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజీ సమాశమయ్యారు. సోమవారం దాడి ఘటనపై వారి నుంచి మంత్రి శ్రీధర్ బాబు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటనలో.. బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడి కేసులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లగచర్ల దాడిలో ప్రధాన నిందితులు సురేష్‌పై నమోదు అయిన
కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం సోమవారం.. దుద్యాలలో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమం కోసం ఉదయమే.. జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోపాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దుద్యాలకు వచ్చారు. కానీ గంట సేపే వేచి చూసినా.. ఆయా గ్రామస్తులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇంతలో జిల్లా కలెక్టర్ వద్దకు స్థానిక బీఆర్ఎస్ నేత సురేశ్ వచ్చారు. రైతలంతా లగచర్లలో మీ కోసం వేచి చూస్తున్నారని చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న లగచర్లకు వెళ్లారు. స్థానిక రామాలయం వద్ద రైతులతో జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతున్నారు. అదే సమయంలో దాదాపు 20 నుంచి 30 మంది జిల్లా కలెక్టర్ వైపు దూసుకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. దీంతో ప్రతీక్ జైన్‌ను.. ఆయన కారు వద్దకు తీసుకు వెళ్లారు. ఇక అదే సమయంలో ఇతర ఉన్నతాధికారులపై దాడి చేసేందుకు వారు ముందుకు కదిలారు. వారిని సైతం జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఇంతలో వ్యక్తిగత సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్‌ను కారులో ఎక్కించారు. అదే సమయంలో ఆ కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే అడిషనల్ జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్‌తోపాటు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిపై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారు దాడి నుంచి తప్పించుకోనేందుకు పంట చేలోకి పారిపోయారు. ఇంతలో సమాచారం అందడంతో.. లగచర్లకు పోలీసులు వచ్చారు. దీంతో ఈ ఇద్దరు ఉన్నతాధికారులను పోలీసులు రక్షించారు. మరోవైపు జిల్లా ఉన్నతాధికారులపై దాడి ఘటన నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు నిరసన బాట చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారీపై నజర్

హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్నిడ్రగ్ కంట్రోల్ అథారిటీ అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ పక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించక పోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించ గలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు.2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు.డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు.సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# 8 మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
రాష్ట్రంలో ఎనిమిది వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి జిల్లా మద్నూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా జి.సౌజన్య, వైస్ చైర్ పర్సన్‌గా హెూన్నపవర్ పరమేశ్‌ను ప్రభుత్వం నియమించింది. హుజూరాబాద్ అగ్రికల్చర్ మా ర్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా గూడూరి రాజేశ్వరిని, వైస్ చైర్ పర్సన్‌గా నామ్‌పెల్లి తిరుపతిని నియమించారు. కమలాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా తోటమ్ ఝాన్సీ రాణిని, వైస్ చైర్ పర్సన్‌గా దేశిని ఐలయ్యను, జైనూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా కూడమేథ విశ్వనాథ రావు, వైస్ చైర్ పర్సన్ గా బానోత్ జాయివంత్‌ను, కొడకండ్ల మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా నల్ల అండాలు, వైస్ చైర్ పర్సన్ గా దేశగాని నాగరాజుని నియమించారు.
అలాగే పాలకుర్తి మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా లావుడ్య మంజుల, వైస్ చైర్ పర్సన్‌గా ఏనుముల మల్లారెడ్డిని, హైదరాబాద్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా చెకోలేకర్ లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ గా కోట్ల శ్రీనివాస్‌ని నియమించారు. మెట్‌పల్లి మార్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూన గోవర్ధన్, వైస్ చైర్ పర్సన్‌గా తిప్పిరెడ్డి అంజి రెడ్డిని నియమించారు. దీంతో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 113 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్‌ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు. మేం ఢిల్లీకి వస్తే మీకెందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతానన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. నలుగురు బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎలకు నోటీసులు

హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తాజాగా మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంఎల్ఎలు నలుగురికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్‌కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ ఎంఎల్ఎలు కూడా నోటీసులు అందుకున్నట్లు సమాచారం. ఫోరెన్సిక్ రిపోర్ట్‌లో లభించిన క్లూస్ ద్వారా వీరికి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ ముఖ్యనేత, మాజీ మంత్రి కెటిఆర్ ఢిల్లీ పర్యటనలో ఉండగా రాష్ట్రంలో చోటు చేసుకున్న ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.ఎప్పుడు ఎవరికి నోటీసులు వస్తాయోనని బిఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. అమృత్ టెండర్లలో తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇదే విషయమై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడానికి కెటిఆర్ ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణ సర్కార్‌పై ఫిర్యాదు చేయనున్నారు. మరోవైపు, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నింది తుడిగా పోలీసులు పేర్కొన్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికాకు పారిపోయిన సంగతి తెలిసిందే. అమెరికా టూర్‌లో ఉన్నానని, ఇండి యాకు తిరిగి వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని ప్రభాకర్ రెడ్డి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే, నెలలు గడిచినా ఆయన తిరిగి రాకపోవడంతో ప్రభాకర్ రావును భారత్ కు రప్పించడంపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అయితే ప్రభాకర్ రావుకు తాజాగా అమెరికా గ్రీన్ కార్డ్ వచ్చిందని, ఇప్పట్లో ఆయన భారత్ కు వచ్చే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సందర్భంగా అప్పటి ప్రతిపక్షాలకు సంబంధించిన డబ్బును సీజ్ చేసే విషయంలో ఇప్పుడు అరెస్టు అయిన పోలీసుల పాత్ర ఉంది.వీటితోపాటు అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీస్ వాహనాల్లో డబ్బులు సైతం వెళ్ళినట్లు చార్జిషీట్లోనూ దర్యాప్తు అధికారులు వెల్లడించారు. అయితే ఇప్పుడు నోటీసులు అందుకున్న మాజీ ఎమ్మెల్యేలే పోలీసుల సహాయంతో డబ్బుల సంచులను ఎన్నికలకు తరలించినట్టు పోలీసులకు ఆధారాలు లభ్యమయ్యాయి. దీంతో వీరి స్టేట్‌మెంట్ రికార్డ్ తోపాటు వీరి పాత్ర పైనా పోలీసులు విచారించాల్సిన ఉంది. అందులో భాగంగానే వీరికి నోటీసులు జారీ చేసినట్టు సమాచారం.

# ప్రజాభవన్‌లో జూనియర్ లెక్చరర్ల ధర్నా..




హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
తమకు అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వండని జూనియర్ లెక్చరర్లు ఆందోళనకు దిగారు. హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మ జ్యోతిరావు ఫూలే ప్రజాభవన్‌లో జూనియర్ లెక్షరర్ల అభ్యర్థులు సోమవారం ధర్నా చేపట్టారు. 1392 మంది టిజిపిఎస్‌సి జూనియర్ లెక్షరర్స్ అభ్యర్థులకు వెంటనే అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాగా, తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1392 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 3 వరకు వివిధ తేదీల్లో కంప్యూటర్ ఆధారితంగా ఈ పరీక్షలు నిర్వహించారు. అనంతరం జులై నెలలో ఈ పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా జనరల్ ర్యాంకుల జాబితాను సబ్జెక్టుల వారీగా టిజిపిఎస్‌సి విడుదల చేసింది. మరోవైపు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో పిడబ్లూడి అభ్యర్థులకు 1:5 నిష్పత్తిలో జాబితాను విడుదల చేసి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి చేసింది. ఈ క్రమంలో గత అక్టోబర్‌లో ఫైనల్ ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే.

# గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
."అమృత్ టెండర్లపై భారాస చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. రెడ్డి పేరు మీద ఉన్న వారంతా నా బంధువులు కాదు. సృజన్ రెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడే. భారాస హయాంలో సృజన్ రెడ్డికి రూ.వేల కోట్ల పనులు కేటాయించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదని ఉపేందర్ రెడ్డే చెప్పారు. ఈ టెండర్ల గురించి ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్. కోర్టుల్లో కేసులు వేస్తామన్నా.. వేసుకోండి" అని రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి విషయంలో తాను పోటీపడేది పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లతో కాదని, న్యూయార్క్ సిటీ, సియోల్ వంటి నగరాలతోనే పోటీ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా ముందుకు సాగుతున్నామన్నారు.
బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఉండనే ఉండదన్నారు. ప్రస్తుతం ప్రపంచం కుగ్రామంగా మారిపోయిందని, కాబట్టి ప్రపంచ నగరాలతో పోటీ పడాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అదానీ పెట్టుబడులు పెడితే... అభివృద్ధి చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ఇతరుల చేతుల్లో ఉన్న వాటిని లాక్కొని అదానీకి ఇవ్వాలని తమకు లేదన్నారు. అదే బీజేపీకి, కాంగ్రెస్‌కు ఉన్న తేడా అన్నారు.ఎన్నికలకు ముందు సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, వాటిని క్రమంగా అమలు చేస్తున్నామన్నారు. తాను ఏడో గ్యారెంటీగా డెమోక్రసీని తిరిగి తెస్తానని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. అందుకే కేసీఆర్ మూసేసిన ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను తాను తెరిచానన్నారు. కేటీఆర్, హరీశ్ రావు కూడా అక్కడకు వచ్చి ధర్నా చేసేందుకు అవకాశం ఇచ్చానన్నారు.
2004-2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో గుజరాత్ మోడల్ ప్రచారం కోసం కేంద్రం తరపున పూర్తి సహకారం అందించారని, అందుకే ఆరోజు సీఎంగా ఉన్న మోదీ గుజరాత్‌ను అభివృద్ధి చేసుకోగలిగారన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే వ్యవహరించాలన్నారు. ప్రధాని మోదీ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేస్తామని చెబుతున్నారని, మరి తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు లేకుండా ఎలా చేయగలుగుతారని ప్రశ్నించారు.
సౌత్ నార్త్ ఎందుకు అనడం లేదు?
మీడియా ప్రతినిధి 'నార్త్, సౌత్' అంటూ ఓ ప్రశ్న వేయగా... మీ ప్రశ్నలో వివక్ష ఉందని, 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' అని ఎందుకు అనడం లేదన్నారు. దానికి మీడియా ప్రతినిధి, ఓకే 'సౌత్ నార్త్' అని కరెక్ట్ చేసుకున్నారు. తెలంగాణ రూపాయి కేంద్రానికి ఇస్తే తమకు 40 పైసలు మాత్రమే వస్తున్నాయన్నారు. అదే బిహార్‌కు రూ.7, యూపీకి రూ.2కు పైగా పోతోందన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు వస్తున్నాయన్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఎందుకు ఉండాలని ప్రశ్నించారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి..

## వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్పై సూచన..

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు..





ప్రజావినికిడి, (శంషాబాద్) శంషాబాద్ మండల పెద్దషాపూర్ గ్రామ పరిధిలో గల ఎన్ హెచ్ 44 రోడ్డుపై శంషాబాద్ వైపు వెళ్ళే దారిలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తికి ఆక్సిడెంట్ అయి తీవ్రమైన రక్తగాయలు అయినది అని డయల్ 100 కాల్ రాగా విషయం తెలిసిన వెంటనే శంషాబాద్ పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్ళి చూడగా అక్కడ ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు సుమారు 50-55 సంవత్సరాల ఉండి,ఆక్సిడెంట్ వల్ల శరీరంపై బాగా రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు అని తెలిసి,అట్టి మృతుడిని తదుపరి చర్య నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు పెద్ద షాపూర్ గ్రామ పరిధిలో రొడ్డుని దాటుతుండగా షాద్ నగర్ వైపు నుండి వస్తున్న కారు గుద్దడంతో తీవ్రమైన రక్త గాయాలై చనిపోయాడు. మరణించిన వ్యక్తి వయస్సు దాదాపు 50-55 సంవత్సరాలు, బ్లూ కలర్ షర్టు,డార్క్ బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు మృతుడు కూలి పని చేసుకుని జీవించే వ్యక్తి లాగా అనిపిస్తున్నాడు విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునామని అని శంషాబాద్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తేలిపారు.మృతుని గురించి ఏదైనా సమాచారం తెలిసినట్లైతే శంషాబాద్ పి ఎస్ 8712663308 కానీ 8712663301 నరసింహ రావు, ఎస్ ఐ ని సంప్రదించాలని కోరారు.

# రోడ్డు పనులు కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(కొత్తూరు): రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం చింతగట్టు తాండ నుండి పోల్కొని గుట్ట తండా వరకు 92 లక్ష రూపాయలతో బిటి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ఈ కార్యక్రమం లో ఎంపీపీ శివ శంకర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,సిద్దాపూర్ శేఖర్ రెడ్డి,ప్రభాకర్, జంగయ్య,కొమ్ము కృష్ణ లింగారం సురేష్ గౌడ్,రాం చందర్ నాయక్,గోపాల్ నాయక్,రెడ్యా నాయక్,హర్యా నాయక్,తదిరులు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేయాలి..

## బిజెపి నేత గౌతమ్ రావు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): సంస్థాగతంగా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్.గౌతమ్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపి నగర కార్యాలయంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికలు 2024 కు సంబంధించి వర్క్షాప్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ, బూత్ స్థాయిలో బలమైన శక్తిగా అవతరించినప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు.ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి భారతీయ జనతా పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని,బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎన్నికలు జరుగుతాయని గౌతమ్ రావు స్పష్టం చేశారు.అదేవిధంగా జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శ్రీకాంత్ నియమితులయ్యినట్లు ప్రకటించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ బీజేపీ అని ఆయన తెలిపారు చేశారు.ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, కృష్ణ గౌడ్,నంద కిషోర్ యాదవ్,వనం రమేష్, రమేష్ యాదవ్, యశ్వంత్,ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గోన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడికి నిరసన..

## షాద్ నగర్ ఆర్డిఓ సరిత తో సహా సహ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన..



ప్రజావినికిడి,(షాద్ నగర్): నిన్న కొడంగల్ నియోజకవర్గం లోని లగచర్ల గ్రామంలో భూ సేకరణ నిమిత్తమై గ్రామస్తులతో చర్చించడానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అలాగే మిగతా అధికారులపై గ్రామస్తులు చేసిన దాడికి నిరసనగా ఈరోజు షాద్ నగర్ లో రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్డీవో సరితతో పాటు కార్యాలయంలో పనిచేస్తున్న సహా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రభుత్వ నిర్ణయాలకు కట్టుబడి తమ ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తామని అంతేకానీ తమకు ప్రజలపై ఎలాంటి భేదాభిప్రాయాలు ఉండవని,ప్రభుత్వ అధికారులపై ఇలాంటి దాడులు జరగడం చాలా శోచనీయమని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటూ వ్యక్తం చేస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతున్నామని తెలిపారు.

# కుల సర్వే ఫార్మేట్ లో సగరులను వృత్తి కులంగా గుర్తించకపోవడం అన్యాయం..

## డెడికేటెడ్ కమిషన్ ముందు అభ్యంతరం వ్యక్తం చేసిన సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర..





ప్రజావినికిడి(హైదరాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల సర్వే ఫార్మేట్ బుక్ లెట్ లో వృత్తికులాలను పొందుపరచడంలో సగర కులాన్ని వృత్తి కులంగా పొందుపరచకపోవడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డెడికేటెడ్ కమిషన్ ముందు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది.మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని దామోదర సంజీవయ్య భవన్ లో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ బూసని వెంకటేశ్వరరావు ను తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర,ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర లు కలిసి అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ 'డీ' లో ఉన్న సగర కులాన్ని సామాజిక కోణంలో తక్కువ సంఖ్యగా చూపుతూ ప్రభుత్వాలు, పాలకులు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.కొన్ని బిసి కులాలను మాత్రమే వృత్తి కులాలుగా నిర్ధారిస్తూ సమగ్ర కుల సర్వే ఫార్మేట్ బుక్ లెట్ లో ముద్రించడం సబబు కాదని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుకు లోనైన నిర్మాణరంగం పై ఆధారపడి ఉప్పర పని కులవృత్తిగా కొనసాగుతున్న తమను ప్రభుత్వ అధికారులు నిర్ధారించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న సమగ్ర కుల సర్వేలో సరియగు సంఖ్య నిర్ధారణ కాకపోతే దానికి ప్రభుత్వంలో ఉన్న అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కులవృత్తులను గుర్తించి ఏర్పాటుచేసిన ఫెడరేషన్లు కొనసాగుతున్నాయని, ప్రభుత్వం ఒక వైపు అధికారికంగా కులవృత్తులను గుర్తించి ఫెడరేషన్లను కొనసాగిస్తున్న క్రమంలో మరోవైపు సమగ్ర కుల సర్వేలో మాత్రం సగర కులాన్ని వృత్తి కులాంగ గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. భవిష్యత్తులో సగర కులాన్ని ఇదేవిధంగా గుర్తించకుండా అన్యాయం చేయడానికి చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వంలో పని చేస్తున్న కొంతమంది అధికారులు కూడా కొన్ని సామాజిక వర్గాలకే పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు.

# ప్రజా సమస్యలే ఆయుధంగా ఎర్రజెండా పోరాటాలు నిర్వహిస్తాం..

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రాజు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రాజు అన్నారు షాద్ నగర్ పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలోని ఈరోజు టౌన్ మహాసభ కామ్రేడ్ చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి రాజు హాజరై అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పరిపాలనను కొనసాగిస్తున్నాయని దానిని తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో మళ్ళీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా జమిలి ఎన్నికల పేరుతో బిజెపి కుట్టలు పన్నుతుందని ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలే ఏ జండగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ప్రాంతంలో భూ పోరాటాలు పెద్ద ఎత్తున గతంలో నిర్వహించామని గుర్తు చేశారు అదేవిధంగా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను వెంటనే ఇవ్వాలని మరియు ఖాళీ స్థలం ఉన్న వారికి కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని అలాగే ఆసరా పెన్షన్లు రేషన్ కార్డులను ప్రభుత్వం వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్,కురుమయ్య, ఈశ్వర్ నాయక్,లక్ష్మి మీనాజ్ బేగం,పద్మా రెడ్డి,చంద్రమౌళి, ఆంజనేయులు గౌడ్, మహమ్మద్ బాబు, గౌసియా,పారిజాత తదితరులు పాల్గొన్నారు

# జెడ్ పే గుడ్ పే



ప్రజావినికిడి, (ముషీరాబాద్): జెడ్ పే ద్వారా అందరికీ లాభాలు ఉన్నాయని, నిరుద్యోగులకు, వ్యాపారస్తులకు ఇదొక మంచి సదావకాశం ఉందని జెడ్ పే డైరెక్టర్ అరవింద్ సింగ్ అన్నారు.హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జెడ్ జార్సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిల్వర్ డైరెక్టర్ బాలాజీ నాయక్ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్ పే డైరెక్టర్ అరవింద్ సింగ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రతి ఒక్క మనిషి కలలు కంటారని ఆ కలలు నెరవేరాలంటే కేవలం జెడ్ పే లో మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు.ఫోన్ పే, గూగుల్ పే లాగానేజెడ్ పే ను ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనిఇట్టావా నగర కేంద్రంలో 2024 మే 30 నప్రారంభించడం జరిగిందని అన్నారు. జెడ్ పేకుసీఈఓ గా ప్రతాప్ సింగ్,డైరెక్టర్లుగా వికాస్ కుమార్, అరవింద్ సింగ్ లు వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. జడ్ పే లో మెంబర్షిప్ 12 వందలతో మొదలుకొని వందలు, వేలు,లక్షలు,కోట్ల వరకు సంపాదించుకునే అవకాశం ఉందన్నారు. నేటి కాలంలో ఏ వ్యాపారం చేయాలన్నా కూడా పెట్టుబడి ఉండాలన్నారు. పెట్టుబడి పెట్టాక కూడా ఆ వ్యాపారం నడుస్తుందో లేదో కూడా తెలియదు. అలాంటిది ఇక్కడ జెడ్ పే లో ఎలాంటి పెట్టుబడి లేదు. గ్రాడ్యువేషన్ అవసరము లేదు. ఎక్కువగా చదువుకునే వారు అవసరము లేదు.ఇక్కడ లంచాలు లేవు.ఎనిమిది గంటల ఉద్యోగము లేదు. కేవలం ఒక సభ్యుడు తన సమయాన్ని కేటాయించి స్వేచ్ఛగా చేసుకునే వ్యాపారం కేవలం ఒకే ఒక జడ్ పే అని అన్నారు.ప్రతి ఒక్కరూ ఒక ఐదు మందిని ప్లాన్ చేసుకొని ప్రారంభిస్తే నెలలో 150 మంది సభ్యులు దొరకగా అందులో 50 మంది నిబద్ధతతో పని చేసిన కూడా మంచి ఆదాయం తనంతట అదే రావడం ప్రారంభమవుతుంది. ఇల్లీగల్ గా కాకుండా లీగల్ గా ఉండే జడ్ పే లో ఎవరికీ భయపడే అవసరం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా ఉన్నాయన్నారు. అన్ని అనుమతులతో ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఇందులో చేరిన సభ్యులు ఎవరు అధైర్య పడోద్దని ప్రతి ఒక్కరూ కష్టపడి ఇష్టం వచ్చినంత సంపాదించుకునే స్వేచ్ఛ కేవలం జడ్ పే లో మాత్రం ఉందని తేట తెల్లగా తేల్చి చెప్పారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి,జిల్లా, ప్రాంతీయ ప్రాంతాల నుండి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి

## గ్రామాలల్లో పోలీసులను మోహరించడం దారుణం : ఈటల రాజేందర్



హైదరాబాద్, నవంబర్ 12,(ప్రజావినికిడి: ): భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదని ఆయన గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దుద్యాల ఘటన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని చెప్పారు. దాడి వెనుక ఎవరున్నా సహించేది లేదని చెప్పారు. ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నర్కుడలో నిబంధనలకు విరుద్ధంగా కాంక్రీట్ మిషన్..






## - చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్న అధికారులు..

**- కాలుష్యంతో రోగాల బారిన పడుతున్న ప్రజలు..**

**- నర్కుడలో ఉన్న కాంక్రీట్ మిషన్ పై చర్యలు తీసుకోవాలి..**

**ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 12:** కలుషితం చేస్తున్న కాంక్రీట్ మిషన్లపై చర్యలు తీసుకోవాలని పరువు స్థానికులు కోరుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణాన్ని విషవలయంలోకి నెట్టి వేస్తున్న కాంక్రీట్ మిషన్ల విషయంలో ఎలాంటి ఉదారత చూపించకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల కాంక్రీట్ మిషన్ల ఏర్పాటు పరంపర కొనసాగుతుంది. కాంక్రీట్ మిషన్ల వల్ల వచ్చే దుమ్ము దూలి వల్ల పచ్చని చెట్లు దుమ్ముదులితో కొట్టుమిట్టా డుతున్నాయని పచ్చదనం లేక కాంక్రీట్ మిషన్ల వద్ద చూస్తే వాటి పరిస్థితి అవగతం అవుతుందని పలువురు స్థానికులు వాపోతున్నారు.చుట్టు పక్కల ఉండే ప్రజానీకానికి కాలుష్యం వెదజల్లుతూ,తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న విషయమై స్థానికులు కండిస్తున్న రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ఫలితంగా చిన్న పిల్లలు,వయసు మళ్ళిన వృద్దులు నానా రకాల ఇబ్బందులకు, అనారోగ్యానికి గురవుతున్నారని భారీ వాహనాల రాక పోకల దృష్ట్యా రహదారి కాస్తా పూర్తిగా దెబ్బ తినడం వలన ప్రస్తుతం పాఠశాల వాహనాలు సైతం తిరుగ లేక పిల్లలు పెద్దలు అందరూ నరకయాతన పడుతున్నారు.

గ్రామంలో కాంక్రీట్ మిషన్ ను ఏర్పాటు చేశారు.నిబంధనల గాలికి వదిలేస్తూ కాంక్రీట్ మిషన్ ఏర్పాటు చేశారు. దీనివల్ల పంటలతో పాటు గ్రామంలోకి దుమ్మి జోలి వ్యాపించి రోడ్డు కిరువైపులా పచ్చదనంతో ఉన్న చెట్లు మీద బూడిద రాళ్లతో అంద వికారంగా తయారైందని ఈ కాంక్రీట్ మిషన్ వల్లనే పంటలు కూడా విషతువ్యమవుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. గ్రామాలలో కాంక్రీట్ మిషన్ ఏర్పాటు చేయడం ఏమిటని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రికి రాత్రే అనుమతులు లేకున్నా నిబంధనలు ఉల్లంఘించి గ్రామాలలో ఇలాంటి కాంక్రీట్ మిషన్ ఏర్పాటు చేయడం వల్ల రాబోయే రోజుల్లో పంటలపై పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అదేవిధంగా అక్కడి ప్రజలపై కూడా పెద్ద ఎత్తున ప్రభావం చూపే అవకాశముందని వాపోతున్నారు. ఎలాంటి అనుమతులు లేకపోయినప్పటికీ ఇలా గ్రామాల మధ్యన కాంక్రీట్ మిషన్లు ఏర్పాటు చేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో కాంక్రీట్ మిషన్ల నుంచి వచ్చే దుమ్ము దూడికి రోడ్డుపై వచ్చే వాహనాలు కనిపించకపోవడం ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని అదేవిధంగా అక్కడ పండాల్సిన పంటల మీద ప్రభావం పడుతుందని వాటిని తిన్న మానవులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా కాంక్రీట్ మిషన్లు ఏర్పాటు చేసిన వారిపై నిబంధనల విరుద్ధంగా నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.పచ్చటి గ్రామాల్లో విషము చిమ్ముతున్న కాంక్రీట్ మిషన్లపై అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి విరుద్ధంగా కాంక్రీట్ మిషన్ చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

---

## సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):చంపాపేట డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ నందు దాదాపు 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం డిఫెన్స్ కాలనీ నందు నిర్మిస్తున్న కమ్యూనిటి హాల్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ముడుపు రాజిరెడ్డి,మహిళ అధ్యక్షురాలు రోజారెడ్డి,సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి,సదానంద్ రెడ్డి,కాలనీవాసులు జైపాల్ రెడ్డి,సురేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,కృష్ణరెడ్డి,రాము,బాలరాజు,భాస్కర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,నాయకులుమల్లేష్ గౌడ్,అంజిరెడ్డి,బెనర్జీ,యాదగిరి,బొంబాయి,రమాదేవి,ఉమ మహేశ్వర్,రాజు,వసంత తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లులను పర్యవేక్షించిన రాజేంద్ర నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి..

**-అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు65 పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి..**

ప్రజావినికిడి (రాజేంద్రనగర్) నవంబర్ 12, రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాలాజీ కాలనీ అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లులను రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి గారు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కాలనీ లో పర్యవేక్షించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ, ల్డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని



ఆయన అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా వేయవలసిన కొన్ని రోడ్డు ప్రాంతాన్ని వీక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఆడీకే జనార్ధన్ జిహెచ్ఎంసి ఏ ఈ



నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హరీష్ తలారి చిన్న పాండు యాదవ్ రఘు సుజాత రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై దాడుల చేయడం దుర్మార్గం

**మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్**

మహబూబాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి: సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గ కొడంగల్‌లోని లెగచెర్లలో గిరిజనులపై పోలీసులు దాడులు చేయడం అమానుషమని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో 13వేల ఎకరాల భూమి ఉండగా, ఇక్కడ కాదని కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీ తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎందుకు ఆరాటపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. పచ్చని పొలాల మధ్య ఫ్యాక్టరీ పెట్టడం వల్ల పొల్యూషన్‌తో చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఇబ్బంది వాటిల్లుతుందని నిన్న అధికారులు పోతే రైతులు అడ్డగించారన్నారు. రైతుల బాధలను అర్థం చేసుకోకుండా అర్ధరాత్రి పోలీసులు వేల సంఖ్యలో వెళ్లి గిరిజనులను అరెస్టు చేసి కొట్టడాన్ని కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నాం. నీ సొంత నియోజకవర్గంలోనే రైతులను మెప్పించలేని రేవంత్ రెడ్డి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఎలా మెప్పిస్తారని ఆమె సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజలు చేసుకున్న పాపమా అని నిలదీశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న సీఎం రేవంత్‌పైనే కేసులు పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత 11 నెలల కాలంలో ఇప్పటికీ 25 సార్లు ఢిల్లీ వెళ్లారని, ఆరోపించారు.

## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

**యువత ఈ సవాల్ ను స్వీకరించాలి - కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు**

హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి: పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఏక్ భారత్ శ్రేష్ట్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.



ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్యం÷-ర అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# కాంగ్రెస్‌ను ఉపయోగించుకొని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు: జగదీశ్ రెడ్డి

**ఒరిజినల్ కాంగ్రెస్ లీడర్లు రేవంత్‌ను చూసి భయపడే పరిస్థితి ఉందన్న మాజీ మంత్రి**
**రేవంత్ రెడ్డి చెడ్డపేరు తెచ్చుకొని చరిత్రలో నిలిచిపోవాలనుకుంటున్నారని ఎద్దేవా**
**25 సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి ఎవరి కాళ్లు మొక్కారని ప్రశ్న**



హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
కాంగ్రెస్ పార్టీని ఉపయోగించుకొని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని చూసి ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... వికారాబాద్‌లో నిన్న అధికారులపై జరిగిన దాడితో రేవంత్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందన్నారు. కేసీఆర్‌ను నోటికి వచ్చినట్లు బూతులు తిట్టి సీఎం టైంపాస్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు.సీఎం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు కేసీఆర్‌ను మరిచిపోయారని చెబుతూనే... పదేపదే కేసీఆర్‌ను తలుచుకుంటూ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. చెడ్డపేరు తెచ్చుకొని చరిత్రలో నిలిచిపోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. నిన్నటి దాడి ఘటన వెనుక బీఆర్ఎస్ కుట్ర అని చెప్పడం విడ్డూరమని, మేధావులు వెళ్లి అసలు విషయం తెలుసుకోవాలన్నారు.ఢిల్లీకి 25 సార్లు వెళ్లిన రేవంత్ రెడ్డి ఎవరి కాళ్లు మొక్కారో చెప్పాలని చురక అంటించారు. కేటీఆర్ ఎందుకు ఢిల్లీ వెళ్లారో మీ ఇంటెలిజెన్స్ ద్వారా కనుక్కోవచ్చని సూచించారు. కాంగ్రెస్, బీజేపీల బండారం బయటపెట్టేందుకే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారని పేర్కొన్నారు. ఏ సమయంలో బయటకు రావాలో కేసీఆర్‌కు తెలుసని... ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ ఓ వ్యక్తి కాదని.. శక్తి అన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఓవైపు రివ్యూ చేస్తున్నట్లు నటిస్తూనే... మరోవైపు ప్లాన్ ప్రకారం మిల్లర్లను, దళారీలను రైతుల మీదకు వదిలారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు. దీని వెనుక వందల కోట్ల రూపాయల కుంభకోణం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. దళారులు, మిల్లర్లతో మంత్రులు కుమ్మక్కు అయ్యారన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులతో ఆడుకుంటోందన్నారు.
బీఆర్ఎస్ హయాంలో రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేశామన్నారు. రైతుల వద్ద ధాన్యం కొనకుండా అధికారులను నల్గొండ జిల్లాకు చెందిన ఓ మంత్రి బెదిరిస్తున్నారని ఆరోపించారు. దళారులతో కుమ్మక్కు కావడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. రైతులు దోపిడీకి గురవుతున్నారని... దీనికి వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు గింజ ధాన్యం కొనుగోలు చేయలేదని... రైతులు ప్రశ్నిస్తే సమాధానం చెప్పేందుకు అధికారులు భయపడుతున్నారన్నారు.

# త్వరలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు..

## -ప్రణాళికల రూపకల్పనకు మంత్రి తుమ్మల ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
త్వరలో వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని పునరుద్ధరించడానికి కావాల్సిన నిధులు, పథకం అమలు తీరుతెన్నులపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు.
మంగళవారం వ్యవసాయ కార్యదర్శి రఘునందన రావుతో, వ్యవసాయ డైరెక్టర్ గోపితో సహకార సంస్థలప్రతినిధులతో సమావేశం నిర్వహి ంచారు. మంత్రి ఆదేశాలతో ఈ యాసంగి నుంచి రైతులకు అవసరమైన పనిముట్లు, యంత్రాలను సబ్సిడీపై సరఫరా చేయడానికి, ప్రణాళిక సిద్ధం చేశామని, అందులో భాగంగా జిల్లాల వారీగా ఎక్కువ డిమాండ్ ఉన్న పనిముట్లను, యంత్ర పరికరాల జాబితా సిద్ధం చేసినట్లు డైరెక్టర్, వ్యవసాయశాఖ గోపి తెలిపారు. అంతేకాకుండా మంత్రి ఆదేశాల మేరకు త్వరలోనే పనిముట్ల తయారీ సంస్థల సహకారంతో మార్కెట్లలో కొత్తగా వొచ్చిన పరికరాలపై రైతులలో అవగాహన పెంపొందించే విధంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా యంత్రాంగం ప్రదర్శనకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రోటవేటర్స్, ఎంబి నాగళ్ళు, కల్టివేటర్స్, తైవాన్ స్ప్రేయర్లు, బేలర్స్, పవర్ వీడర్స్, మొక్కజొన్న వొలుచు యంత్రాలు, ట్రాక్టర్లు, కిసాన్ డ్రోన్లు తదితర వాటిని ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై మంత్రి తుమ్మల స్పందిస్తూ, గత 5 సంవత్సరాల నుంచి వ్యవసాయ యాంత్రికరణ పథకానికి, కేంద్ర ప్రభుత్వం తమ వాటా నిధులు విడుదల చేస్తున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా నిధులు విడుదల చేయకపోవడంతో, కేంద్రం తమ వాటా నిధులను విడుదల చేయడం నిలిపివేసిందని తెలిపారు. గతంలో ఇచ్చిన నిధులను కూడా తిరిగి తీసుకోవడంతో రాష్ట్ర రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.
అంతేకాకుండా గత ఐదేళ్ల నుంచి రైతులకు దీనికి సంబంధించి ఎటువంటి అవగాహన లేకపోవడంతో, ఎగ్జిబిషన్లను ప్రభావవంతంగా నిర్వహించాలని, ఎగ్జిబిషన్ ఏర్పాటుకు కావాల్సిన నిధులు కూడా సమకూర్చు కోవాలని, అలాగే సంబంధిత మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి రైతులందరికీ సౌకర్యంగా ఉండేలా జిల్లా స్థాయిలో స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

# ఇది ట్రైలర్ మాత్రమే: హరీశ్‌రావు

**ముందుంది అసలు సినిమారేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన రైతుభరోసా ఏమైంది?**
**రైతురుణమాఫీకి లేని సొమ్ము మూసీ ప్రాజెక్టుకు ఎక్కడిది?**
**కోరుట్ల ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ పాదయాత్ర సందర్భంగా జగిత్యాల కార్నర్ మీటింగ్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు**



జగిత్యాల నవంబర్ 12,ప్రజావినికిడి:
రైతుల రుణమాఫీకి లేని సొమ్ము మూసీ ప్రాజెక్టు సుందరీకరణకు ఎ క్కడివని మాజీ మంత్రి, సిద్దిపేట ఎం ఎల్ఏ హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర సర్కారు రైతుల సమస్యలు తీర్చాలని మంగళవారం జగిత్యాల జిల్లా, కోరుట్ల నుండి జగిత్యాల వరకు కోరుట్ల ఎంఎల్ఏ సం జయ్‌కుమార్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు హాజరైన హరీశ్‌రావు జగిత్యాల కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా ఏమైందని సి ఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. రైతు ల బాగుకోరే సిఎం కెసిఆర్ అయితే బూతుల సిఎం రేవంత్‌రెడ్డి అని వ్యా ఖ్యానించారు. సంజయ్ పాదయాత్ర కేవలం ట్రైలర్ మాత్రమేనని, ముం దుంది అసలు సినిమాఅని అన్నారు.రైతుల ధాన్యం క్వింటాల్‌కు రూ. 2280తో పాటు రూ.500బోనస్‌తో రూ.2800 రైతుకు గిట్టుబాటు రావాలని, కానీ ప్రస్తుతం రూ.1800లకు కొనుగోలు చేసి రూ. వెయ్యి నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బోనస్, రైతుబంధు, రుణమాఫీ ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. అ సెంబ్లీ ఎన్నికల్లో బాండ్ పేపర్లు, పార్లమెంట్ ఎన్నికల్లో దేవుళ్ల మీద రేవంత్‌రెడ్డి ఓట్లు పెట్టి రైతులను మోసం చేశారన్నారు. రైతు రుణమాఫీ చేస్తే ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేస్తా అ ని తాను అన్నానని, కానీ ఇంకా రైతులకు రుణమాఫీ పూర్తి చేయలేదన్నారు. ఆగస్టు 15, దసరా, దీపావళికి చేస్తామని హామీ ఇచ్చుకుంటూ మళ్లీ డిసెంబర్ 9కి అంటున్నారని ఎద్దేవా చేశారు. వడ్డీతో సహా రుణమాఫీ, బోనస్, రైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ పాదయాత్రలో మాజీ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎంఎల్‌సి ఎల్ రమణ, బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తల జేబుల నుండి దొంగలు హస్తలాఘవం ప్రదర్శించి, మని పర్సులు కొట్టేశారు. అయితే, అనుమానిత వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఫాం హౌస్ కేసు.. విజయ్ మద్దూరికి లుకౌట్ నోటీసులు జారీ

హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
జన్వాడ ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీపై పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేశారు. పార్టీలో పాల్గొన్న వారికి టెస్టులు చేయగా డ్రగ్స్ పాజిటివ్ గా తేలిన విజయ్ మద్దూరికి పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. దేశం విడిచి పారిపోకుండా ఉండేందుకు విజ య్ మద్దూరికి లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. జన్వాడ ఫాం హౌస్ పార్టీలో పాల్గొన్న వారికి కొకైన్ డ్రగ్ పాజిటివ్ రావటంతో మోకిల పోలీసులు ఎన్‌డిపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.కెటిఆర్ బావమరిది రాజ్ పాకాలకు చెందిన జన్వాడ ఫాం హౌస్ పై పోలీసులు దీపావళి పండుగ సమయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ పెద్ద శబ్దాలు పెట్టి పార్టీ చేసుకుంటున్నట్లు పోలీసు లు గుర్తించారు. విదేశీ మద్యం బాటిల్స్, కొన్ని మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల తనిఖీ సమయంలో అక్కడ కనిపించిన లిక్క ర్ బాటిల్స్ వీడియో, ఫొటోలు వైరల్ కావడం తెలిసిందే. ఆ పార్టీలో పాల్గొన్న వారికి టెస్టులు నిర్వహించగా విజయ్ మద్దూరికి కొకైన్ పాజిటివ్ గా వచ్చినట్లు ఎఫ్ఐఆర్‌లో వెల్లడించారు. దాంతో ప్రభుత్వం అప్రమత్తం అయింది. ఫ్యామిలీ పార్టీ, ఫ్యామిలీ గెట్ టు గేదర్ పేరుతో డ్రగ్స్, మత్తు పదార్థాలు తీసుకోవడం ఏంటని కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. పోలీసుల తనిఖీకి కొన్ని నిమిషాల ముందు కెటిఆర్ కుటుంబసభ్యులు సైతం అక్కడి నుంచి వెళ్లిపోయారని సైతం కొన్ని సోషల్ మీడియా ఖాతాల్లో విపరీతంగా ప్రచారం జరిగింది.

# సమగ్ర సర్వేలో వ్యక్తిగత వివరాలు ఎందుకు

**ప్రజలకు అనుమానాలు రావడం సహజం**
**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

వరంగల్, నవంబర్ 12,ప్రజావినికిడి:
సమగ్ర ఇంటింటి సర్వేలో వ్యక్తిగత వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇన్ని ప్రశ్నలతో ప్రజల వద్దకు వెళితే వారు సహజంగానే అనుమానిస్తారని అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన కోసమే సర్వే చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్నదని, మైనార్టీ నాయకులను అణిచివేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎప్పుడో అమలు చేస్తారో కాంగ్రెస్ పార్టీకే తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు హామీ ఇచ్చిన రైతు భరోసా, రూ. రెండు లక్షల రుణమాఫీ కూడా చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఏ మంత్రి ఏం మాట్లాడుతారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలైనా ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని తమ్మినేని అన్నారు.

# రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట

**పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తాం - ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**




హైదరాబాద్, నవంబర్ 12,ప్రజావినికిడి:
రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పుతున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్య

**కారకులను శిక్షించాలని బిఆర్ఎస్‌వి ధర్నా**

నిర్మల్ నవంబర్ 12,ప్రజావినికిడి:
ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్యపై కారకులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాసర ట్రిపుల్ ఐటీ మెయిన్ గేట్ వద్ద బీఆర్ఎస్వీ నాయకులు నిరసన చేపట్టారు. విద్యార్థుల సమస్యలను వెంటనే తీర్చాలని, వీటిపై అధికారులతో మాట్లాడాలని, లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేశారు. కాగా, నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో సోమవారం పీయూసీ రెండో సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ(18) హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌కు చెందిన రవీందర్-ఉజ్వల దంపతుల కూతురు స్వాతిప్రియ ట్రిపుల్ ఐటీలో పీయూసీ రెండో సంవత్సరం చదువుతుంది. హాస్టల్ గదిలో తోటి విద్యార్థులు టిఫిన్ చేయడానికి మెస్‌కు వెళ్లగా ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తోటి విద్యార్థులు టిఫిన్ చేసి రూంకు వచ్చాక స్వాతి ప్రియ ఉరి వేసుకుని ఉండడంతో విషయాన్ని సెక్యూరిటీ
సిబ్బందికి తెలిపారు. అధికారులు సీఐ రాకేశ్, బాసర ఎస్సై గణేశ్‌లకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని కిందకి దించి అంబులెన్సులో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.స్వాతిప్రియ ఫోన్, అక్కడ లభ్యమైన సూసైడ్ లెటర్‌ను స్వాధీనం చేసుకుని స్వాతిప్రియ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కాగా.. యూనివర్సిటీకి చేరుకోక ముందే మృతదేహాన్ని తరలించడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు నా బిడ్డను ట్రిపుల్‌ఐటీ యాజమాన్యమే చంపేసిందని ఆవేదనను వ్యక్తం చేశారు. సీనియర్ విద్యార్థితోపాటు మరో తోటి విద్యార్థిని కూడా తనను వేధిస్తున్నారని నా కూతురు చెప్పిందని ఆఫీసులో ఫిర్యాదు చేయమన్నామని, ఫిర్యాదు చేసిన ట్రిపుల్ ఐటీ యాజమాన్యం పట్టించుకోక పోయి నా బిడ్డ చావుకు కారణమయ్యారని వాపోయారు.

# మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం...!

**ఎన్డీయే కూటమి కోసం ప్రచారం చేయనున్న ఏపీ డిప్యూటీ సీఎం**
**తెలుగు వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ నెల 16, 17 తేదీల్లో ప్రచారం**



అమరావతినవంబర్ 12,ప్రజావినికిడి:
మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నెల 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయి. ఈ క్రమంలోనే బీజేపీ అధిష్ఠానం మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ తో ప్రచారం చేయించనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో వివిధ ప్రాంతాల్లో బీజేపీ కోసం ప్రచారం చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన విషయం తెలిసిందే. ఎన్డీయే కూటమిలో భాగమైన జనసేన.. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి సహకరించనుంది. రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు పవన్ కల్యాణ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇందుకోసం బీజేపీ సీనియర్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఓటీటీ వైపు నుంచి మెప్పిస్తున్న 'నందన్' మూవీ!




తమిళంలో ఈ మధ్య కాలంలో గ్రామీణ నేపథ్యంలో వచ్చిన సినిమాలలో 'నందన్' ఒకటి. ఎరా శరవణన్ దర్శక నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమాలో శశికుమార్ – సురుతి పెరియస్వామి ప్రధానమైన పాత్రలను పోషించారు. గిబ్రాన్ సంగీతాన్ని అందించిన ఈ సినిమాను, సెప్టెంబర్ 20వ తేదీన విడుదల చేశారు. అయితే అప్పుడున్న పోటీ వలన ఈ సినిమాకి థియేటర్లు దొరకడం కష్టమైపోయింది. అందువల్ల ఆ హడావిడిలో ఈ సినిమా గురించి ఎవరూ పెద్దగా మాట్లాడుకోలేదు. అలాంటి పరిస్థితుల్లో అక్టోబర్ 11వ తేదీ నుంచి ఈ సినిమాను అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ చేస్తున్నారు. అప్పటి నుంచి కూడా తమిళంలో మాత్రమే ఈ సినిమా అందుబాటులో ఉంది. అయితే థియేటర్ల నుంచి ఆశించిన స్థాయిలో రెస్పాన్స్ ను అందుకోలేకపోయిన ఈ సినిమాకి, ఓటీటీ వైపు నుంచి మంచి ఆదరణ లభిస్తున్నట్టుగా తెలుస్తోంది. సహజత్వానికి దగ్గరగా ఉన్న కారణంగా ఈ కంటెంట్ కనెక్ట్ అయిందని అంటున్నారు. కథలోకి వెళితే... అది ఒక గ్రామం... ఆ గ్రామానికి ప్రెసిడెంట్ గా పెద్దకోపు లింగం (బాలాజీ శక్తివేల్) ఉంటాడు. చాలా కాలంగా అదే కులానికి సంబంధించిన... అదే కుటుంబానికి సంబంధించినవారే అక్కడ పెత్తనం చేస్తుంటారు. తక్కువ కులాల వారి పట్ల నియంతృత్వం చూపిస్తుంటారు. ప్రెసిడెంట్ కోపులింగం అంటే అంబేద్ కుమార్ (శశి కుమార్)కి ఎంతో అభిమానం. తన స్వార్థం కోసం అతణ్ణి పావుగా ఉపయోగించుకోవడానికి ప్రెసిడెంట్ ట్రై చేస్తాడు. పర్యవసానంగా ఏం జరుగుతుందనేది కథ. త్వరలో తెలుగులోను ఈ సినిమా అందుబాటులోకి వస్తుందేమో చూడాలి మరి.

# 'భైరవం' నుంచి మంచు మనోజ్ మాసీ లుక్

బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం భైరవం. ఈ మూవీని ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ ఈ సినిమా నుంచి బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ఫస్ట్ లుక్ పోస్టర్లను రిలీజ్ చేశారు. తాజాగా మంచు మనోజ్ మాసీ లుక్ విడుదలైంది. పోస్టర్‌లో లుంగీపై దర్శనమిచ్చాడు మంచువారబ్బాయి. ఇక పోస్టర్ చూస్తుంటే మాస్ ఫీస్ట్‌లా మనోజ్ పాత్ర ఉండబోతుందని అర్థమవుతోంది. ఇందులో మనోజ్ గజపతిగా కనిపించబోతున్నాడు. భారీ వర్షంలో కారు, దాని పక్కనే గొడుగులు పట్టుకొస్తున్న జనాలు, వారి ముందు ఆవేశంగా నడుచుకుంటూ వస్తున్న గజపతి లుక్ చిత్రంపై ఆసక్తిని పెంచుతుంది.థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా అయిన ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాల బాణీలు అందిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై దీనిని కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు.




# వేటకు సిద్ధమైన రాబిన్ హుడ్




యంగ్ హీరో నితిన్ కెరియర్ ఆరంభంలో 'జయం', 'దిల్', 'సై' లాంటి సినిమాల తర్వాత కమర్షియల్ హీరోగా ఎదగాలని ఎక్కువగా యాక్షన్ ఎంటర్టైనర్ కథలు చేస్తూ వచ్చాడు. అయితే వాటితో అతనికి ఎక్కువగా సక్సెస్ లు రాలేదు. మరల 'ఇష్క్' తో రొమాంటిక్ లవ్ అండ్ కామెడీ సినిమాతో సక్సెస్ అందుకొని ఫామ్ లోకి వచ్చాడు. ఆ తరువాత వచ్చిన 'గుండెజారి గల్లంతయ్యిందే' మూవీ కూడా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గానే వచ్చి సూపర్ హిట్ అయ్యింది. 'లై' సినిమాతో యాక్షన్ ట్రై చేసిన నితిన్ కి ఫెయిల్యూర్ తప్పలేదు. ఇక భీష్మ తో మళ్ళీ ఫామ్ లోకి వచ్చినప్పటికీ ఆ తరువాత ఫ్లాప్స్ తప్పలేదు. చివరిగా వచ్చిన 'మాచర్ల నియోజకవర్గం' యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కి డిజాస్టర్ అయ్యింది. ప్రస్తుతం నితిన్ వెంకి కుడుముల దర్శకత్వంలో 'రాబిన్ హుడ్' సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా డిసెంబర్ 20న థియేటర్స్ లోకి రాబోతోంది. ఈ సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా ఉండబోతోందనే టాక్ వచ్చింది. వెంకి, నితిన్ కాంబినేషన్ లో వచ్చిన 'భీష్మ' తరహాలోనే రాబిన్ హుడ్ ఉంటుందని అందరూ భావించారు. అయితే 'రాబిన్ హుడ్' చిత్రంలో పవర్ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ కూడా వెంకి జోడించాడనే ప్రచారం జరుగుతోంది. ఒక సూపర్ హీరో తరహాలో థ్రిల్ ఇవ్వనున్నట్లు అనిపిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి నితిన్ కొత్త పోస్టర్ రిలీజ్ అయ్యింది. ఇందులో నితిన్ మాస్క్ పెట్టుకొని చాలా ఇంటెన్స్ లుక్ లో చూస్తున్నాడు. ఈ చిత్రంలో నితిన్ దొంగగా కనిపించబోతున్నాడని అందరికి తెలిసిందే. డబ్బున్నవాడిని దోచుకొని పేదలకి పెట్టేవాడిని రాబిన్ హుడ్ తో పోలుస్తూ ఉంటారు. ఇందులో నితిన్ పాత్ర కూడా అదే తరహాలో ఉంటుందని సమాచారం. ఎంటర్టైన్మెంట్ తో పాటు అంతకుమించి పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ కూడా ఈ చిత్రంలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలని అనుకుంటున్నారు. నవంబర్ 14న 'రాబిన్ హుడ్' టీజర్ ని రిలీజ్ చేయబోతున్నారు. ఈ టీజర్ తో మూవీ కంటెంట్ ఎలా ఉండబోతోందనేది ఒక క్లారిటీ వచ్చేస్తుంది. వరుస ఫ్లాప్ లతో ఉన్న నితిన్ ఈ చిత్రంతో కమర్షియల్ సక్సెస్ అందుకోవాలనే కసితో ఉన్నారు. ప్రేక్షకులు నితిన్ నుంచి ఎక్కువగా ఎంటర్టైన్మెంట్ మిక్స్ అయ్యి ఉన్న యాక్షన్ ని కోరుకుంటారు. అలాగే స్ట్రాంగ్ స్టోరీని కూడా చూస్తారు. 'రాబిన్ హుడ్' లో ఆ అంశాలు అన్ని ఉంటాయని ఈ పోస్టర్ చూస్తుంటే అర్థమవుతోంది. మరి ఈ చిత్రం నితిన్ కి ఎలాంటి ఫలితం ఇస్తుందో వేచి చూడాలి.

# 'జీ 5' సెంటర్లోకి అడుగుపెడుతున్న 'మా నాన్న సూపర్ హీరో'




సుధీర్ బాబు తన బాడీ లాంగ్వేజ్ కి తగిన కథలను ఎంచుకుంటూ వెళుతున్నాడు. సినిమా .. సినిమాకి గ్యాప్ తీసుకుంటూ, తనకి నచ్చిన పాత్రలనే చేస్తున్నాడు. తాజాగా ఆయన చేసిన సినిమానే ' మా నాన్న సూపర్ హీరో'. సునీల్ బలుసు నిర్మించిన ఈ సినిమాకి, అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహించాడు. అక్టోబర్ 11వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమాతో, కథానాయికగా 'ఆర్ణ' పరిచయమైంది. ఈ సినిమా త్వరలో ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమవుతోంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను 'జీ 5' వారు దక్కించుకున్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్టు ప్రకటిస్తూ, ఒక పోస్టర్ ను రిలీజ్ చేశారు. జై క్రిష్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాలో, సాయిచంద్ .. సాయాజీ షిండే ముఖ్యమైన పాత్రలను పోషించారు.కథ విషయానికి వస్తే .. చిన్నతనంలోనే తండ్రికి దూరమైన హీరో, మరొకరి దగ్గర పెరుగుతాడు. తనని దత్తత చేసుకున్న వ్యక్తిని తండ్రిగా ప్రేమిస్తాడు. అయితే అనూహ్యమైన కొన్ని పరిణామాల వలన, అతనిని పెంచిన తండ్రి జైల్లో పడతాడు. అతనిని బయటికి తీసుకు రావాలంటే హీరోకి కోటి రూపాయలు అవసరమవుతాయి. ఆ డబ్బు కోసం హీరో ఏం చేస్తాడు? అనే అంశం చుట్టూ ఈ కథ తిరుగుతుంది.

# చూపు తిప్పనివ్వని అందాల పాయల్

తెలుగు ప్రేక్షకులకు 'ఆర్ఎక్స్ 100' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ ఆ తర్వాత టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కేవలం హీరోయిన్‌గానే కాకుండా తనకు వచ్చిన ప్రతి ఆఫర్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు తన పాపులారిటీని పెంచుకునే ప్రయత్నం చేసింది. సినిమాల్లో ఈ అమ్మడు బిజీ బిజీగా నటించడం మాత్రమే కాకుండా పలు సినిమాలతో మంచి నటిగా పేరు సొంతం చేసుకుంది, అలాగే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి.పాయల్ రాజ్‌పుత్ చివరగా గత ఏడాది మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఆ సినిమాలో పాయల్ నటన అవార్డ్ విన్నింగ్ లెవల్‌లో ఉందని విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. ఆ తర్వాత రక్షణ అనే సినిమాతో వచ్చినప్పటికీ పెద్దగా మెప్పించలేదు. ఈ ఏడాది ఒకే సినిమాకు పరిమితం అయిన పాయల్ వచ్చే ఏడాది తన నుంచి మూడు నాలుగు సినిమాలు వస్తాయని ఇటీవల ఒక చిట్‌చాట్ లో చెప్పుకొచ్చింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన షూటింగ్స్‌ను ముగించాలని భావిస్తున్నట్లుగా పేర్కొంది.సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా పాయల్ రాజ్‌పుత్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతోంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెట్టింట అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. క్లీ వేజ్ షో తో పాటు టాప్ యాంగిల్ ఫోటోను షేర్ చేసిన పాయల్ రాజ్ పూత్ కన్నుల విందు చేసింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట గతంలో పాయల్ ఎన్నో స్కిన్ షో ఫోటోలు షేర్ చేసింది. అయితే ఈ ఫోటో చాలా స్పెషల్‌గా అందంగా ఉందని ఆమె ఫ్యాన్స్ తో పాటు పలువురు కామెంట్స్ చేస్తూ లైక్ షేర్ చేస్తూ ఉన్నారు. 2017లో పంజాబీ మూవీ తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన పాయల్ రాజ్ పూత్ తదుపరి సంవత్సరం వీరే కి వెడ్డింగ్ సినిమాతో హిందీ ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తెలుగులో 2018లో ఆర్ఎక్స్ 100 సినిమాతో అడుగు పెట్టింది. ఆసినిమా తర్వాత పాయల్ రాజ్ పూత్ వెంకీ మామ, డిస్కో రాజా, ఆర్‌డీఎక్స్ లవ్, మంగళవారం ఇలా పలు సినిమాల్లో నటించింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది.



# ఇద్దరు వర్మలతో రామ్ గోపాల్ వర్మ



వివాదాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియా ద్వారా ఎప్పుడూ ట్రెండ్‌లోనే ఉంటాడు. ఆయన చేసే కామెంట్స్, షేర్ చేసే ఫోటోలు, వీడియోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో వైరల్ అయ్యే రామ్ గోపాల్ వర్మ ఈసారి ఒక ఫోటోను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. తనతో పాటు మరో ఇద్దరు వర్మలు ఉన్న ఈ ఫోటోను షేర్ చేయడం జరిగింది. ఈ ముగ్గురు వర్మల ఫోటో భలే ఉందని, వీరు ముగ్గురు ఏ సందర్భంలో కలిసి ఉంటారా అంటూ సోషల్ మీడియాతో పాటు మీడియా సర్కిల్స్‌లోనూ ఆసక్తికర చర్చ జరుగుతోంది. హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో స్టార్ దర్శకుడిగా పేరు దక్కించుకున్న ప్రశాంత్ వర్మ బాలీవుడ్ స్టార్స్ తో సైతం సినిమాలకు రెడీ అవుతున్నాడు. ప్రస్తుతానికి ఆయన చేతిలో దాదాపు అర డజను సినిమాలు ఉన్నాయని తెలుస్తోంది. త్వరలోనే ప్రభాస్‌తోనూ సినిమాను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వచ్చాయి. ఆ విషయం పక్కన పెడితే తాజాగా ప్రశాంత్ వర్మ ఒక సందర్భంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మను కలవడం జరిగింది. ఆ సమయంలో రామ్ గోపాల్ వర్మతో పాటు మరో దర్శకుడు సుపర్ణ వర్మ ఉన్నారు. ముగ్గురు వర్మలు ఒకే చోట కలవడంతో ఫోటో దిగి సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడం జరిగింది. ఈ ఫోటోను షేర్ చేసిన రామ్ గోపాల్ వర్మ... వర్మ మరియు వర్మతో వర్మ, అలాగే మాకు కులం ఫీలింగ్ లేదని నేను ప్రమాణం చేయను అంటూ ట్వీట్ చేశాడు. మొత్తానికి వర్మ షేర్ చేసిన ఈ ట్రై వర్మ ఫోటో గురించి చర్చ మొదలైంది. ఈ ముగ్గురు ఏ సందర్భంలో కలిసి ఉంటారు, ఈ ముగ్గురి కలయిక వెనుక ఉద్దేశ్యం ఏంటి అంటూ అంతా చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటో వైరల్ అవుతోంది. సుపార్న్ వర్మ బాలీవుడ్ లో ఫ్యామిలీ మ్యాన్ తో పాటు వెబ్ సిరీస్ లకు రచయితగా దర్శకుడిగా వర్క్ చేయడం జరిగింది. ఈ ముగ్గురు వర్మలు దర్శకులు కావడం విశేషం. రామ్ గోపాల్ వర్మ ప్రస్తుతం పెద్దగా సినిమాలు చేయడం లేదు, కానీ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఇలాంటి పోస్ట్‌లు పెడుతూ ఉంటాడు. ఇక ప్రశాంత్ వర్మ ఈ మధ్య కాలంలో టాప్ దర్శకుడిగా పేరు దక్కించుకున్నాడు. ఇక సుపార్న్ వర్మ మెల్ల మెల్లగా ఇండస్ట్రీలో పాతుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నారు. ముగ్గురు వర్మల కలయిక అనేది కచ్చితంగా చాలా స్పెషల్‌గా చెప్పుకోవచ్చు. అందరి పేర్ల చివర్లో వర్మ అని ఉంది కనుక అంతా ఒకే కులం అయ్యి ఉంటారని, అందుకే వర్మ కులం ఫీలింగ్‌తో ఈ ఫోటోను షేర్ చేశాడా అంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613